ప్రజాకలం

బుధవారం, జనవరి 31, 2024

## రాజ్యసభ కోసం పార్టీల కసరత్తు

రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలు లెక్కలేసుకుంటున్నాయి. ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో అనర్హత వేటు అంశం కొలిక్కి చేరడంతో ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. వాస్తవంగా తెలుగుదేశం పార్టీకి రాజ్యసభ సీటు దక్కించుకునేంత బలం లేకపోయినప్పటికీ గత ఎమ్మెల్సీ ఎన్నికల మాదిరిగా ఏదొకటి జరగకపోతుందా అనే ఆశతో ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారతీయ జనతాపార్టీ ఎంపీ సీఎం రమేష్ పదవీకాలం ముగుస్తుండటంతో రాష్ట్రంలో మూడు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నిలకు సంబంధించి షెడ్యూల్ కూడా విడుదల అయింది? సాధారణంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఈ మూడు ఎంపీ సీట్లను అసెంబ్లీలో పూర్తి మెజారిటీ కలిగిన వైసీపీ గెల్చుకోవాల్సి ఉంది. కానీ సార్వత్రిక ఎన్నికల వేళ మారిన పరిస్థితులతో వీటిపై ఉత్కంఠ నెలకొంది. మూడేళ్ల క్రితం తన పదవికి రాజీనామా చేసిన గంటా శ్రీనివాస్ రాజీనామానను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించారు. అలాగే మూడేళ్లుగా పార్టీలు మారిన మరో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన అనర్హత వేటు ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుంది. స్పీకర్ నిర్ణయం వెలువడిన తర్వాత దానికనుగుణంగా ఎమ్మెల్యేల లెక్క తేలనుంది. ఈలోగా మూడు సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డారు వైసీపీ అధినేత జగన్.ఏ రాష్ట్రంలో అయినా రాజ్యసభ ఎన్నికల్లో ఖాళీ అయిన సీట్లు, ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యే సీట్ల లెక్క ఆధారంగా నిర్ణయిస్తారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అసెంబ్లీలో మొత్తం సీట్లు 175 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ఒక్కో సీటుకు 44 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం అవుతాయి. ఒకవేళ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడితే 8 మంది ఎమ్మెల్యేలతో పాటు గంటా శ్రీనివాస్ కూడా లెక్కలోకి వస్తారు. ఇక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి కూడా రాజీనామా చేశారు. ఈ లెక్కన పదిమంది ఎమ్మెల్యేలను తీసివేస్తే మిగిలిన 165 సీట్ల ప్రకారం ఒక్కో ఎంపీ అభ్యర్థికి 41 మంది ఓట్లు అవసరం అవుతాయి. ఎలా చూసినా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదు.దీంతో ఈ మూడు స్థానాలు తమకే దక్కుతాయనే నమ్మకంతో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు అధినేత జగన్మోహన్ రెడ్డి. మొత్తం మూడు స్థానాలకోసం ముగ్గురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిలో పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గొల్ల బాబూరావు మొదటి నుంచీ పార్టీపై, సీఎం జగన్ పై విధేయతగా ఉన్నారు. తాజాగా ఈయన స్థానంలో మరొకరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి గొల్ల బాబూరావును రాజ్యసభకు పంపాలనే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలిసింది. ఇక ఒంగోలు మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేరు కూడా దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. గతంలోనే రాజ్యసభకు వైవీ సుబ్బారెడ్డి పేరు పరిశీలించినప్పటికీ అప్పట్లో ఉన్న పలు సామాజిక సమీకరణాల్లో భాగంగా సుబ్బారెడ్డికి అవకాశం దక్కలేదు.ఈసారి వైవీకి సీఎం జగన్ అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మరోవైపు చిత్తూరు జిల్లా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. శ్రీనివాసులు ఇప్పటికే మూడుసార్లు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చి వెళ్లారు. బలిజ సామాజిక వర్గంలో శ్రీనివాసులుకు మంచి పేరు ఉండటంతో ఈయన పేరు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు కడప జిల్లాకు చెందిన మేడా రఘునాధరెడ్డిని కూడా పెద్దల సభకు పంపించే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డికి స్వయంగా సోదరుడు మేడా రఘునాధరెడ్డి? గతంలోనే రఘునాధరెడ్డికి అవకాశం ఇవ్వాలని సీఎం జగన్ అనుకున్నప్పటికీ మల్లిఖార్జున రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో ఈయనకు చాన్స్ ఇవ్వలేదు.దీంతో ఈసారి రఘునాధరెడ్డికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.ఈ నలుగురిలో త్వరలో ముగ్గురు పేర్లను అధిష్టానం అధికారికంగా ఖరారుచేసే అవకాశం ఉందంటున్నారు పార్టీలోని ముఖ్యనేతలు?ఈసారి జరుగుతున్న ఎన్నికలతో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం పూర్తిగా కోల్పోనుండగా వైసీపీ బలం పెరగనుంది.

టీడీపీ బరిలో వర్ల రామయ్య, కోనేరు సురేష్

గతంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఒక సీటు దక్కించుకుంది. టీడీపీ తరపున బరిలో నిలిచిన పంచుమర్తి అనురాధ గెలుపుతో ఒక ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసారు. దీంతో వైఎస్సార్?సీపీకి భారీగా నష్టం జరిగింది. అయితే ఈసారి ఇలాంటి పరిస్థితి రాకుండా వైసీపీ జాగ్రత్త పడుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ మాత్రం ఒక సీటు తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుంది. అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలో దింపుతామంటున్నారు ఆ పార్టీ నేతలు.తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల్లో మొత్తం 23 స్థానాలు గెలవగా వారిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ చెంత చేరారు. మరో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. దీంతో టీడీపీకి కేవలం18 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయితే ఎమ్మెల్యేల అనర్హత పై స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఒక్కో రాజ్యసభ స్థానానికి 41 మంది ఎమ్మెల్యేల బలం అవసరం ఉంటుంది. ఎలా చూసుకున్నా కూడా టీడీపీ విజయానికి అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయినా రాజ్యసభ ఎన్నికల కోసం ఇద్దరి పేర్లు పరిశీలిస్తుంది టీడీపీ అధిష్టానం. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యతో పాటు టీడీఎల్పీ ఎలక్షన్ కోఆర్డినేటర్ కోనేరు సురేష్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అయితే తమకు బలం తక్కువగా ఉన్నప్పటికీ పోటీలో అభ్యర్థిని నిలబెట్టడానికి కారణం లేకపోలేదంటున్నారు ఆపార్టీ నేతలు.

# పేదల పక్షపాతి మంత్రి ఉత్తమ్

### -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్




సూర్యాపేట: ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

ఏపదవిలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేదల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లి ఖార్జున్ అన్నారు. మంగళవారం హుజుర్ నగర్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరస రాపరల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి 70.80కోట్ల రూపాయలతో పడావు పడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయించడానికి మంజూరు చేయించిన సందర్భంగా ఆయన ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నపుడు పేద ప్రజల కోసం రాజీవ్ గృహ కల్పన స్కీమ్ కింద ఇళ్ళను నిర్మించిన ఉత్తమ్ అని కొన్ని అని వార్య కారణాల వల్ల అధికారం మారింది.

అప్పటి ప్రభుత్వం లో గత 10 సం లో దాన్ని పట్టించుకునే నాథుడే లేకపోయారు. అప్పటి ప్రభుత్వం తో మాట్లాడి అట్టి ఇండ్లు లకు నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ గా మార్చి పేద ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నం చేసిన ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెవిన్యూ, గృహని ర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని హుజూర్ నగర్ తీసుకొచ్చి అట్టి ఇళ్లను పరిశీలించి 2160 ఇండ్లు నిర్మాణం కోసం మంత్రి ఉత్తమ్ చొరవ తో 74.80 కోట్లు మంజూరు చేయటంతో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించడం జరిగింది . ఈయొక్క కార్యక్రమం లో హుజూర్ నగర్ నియజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా ,గౌడ్ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల పేదింటి కల నెరవేరబోతుందని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో కంకణాల పుల్లయ్య ఎక్స్ కౌన్సిలర్ ,జ్ఞానయ్య ,దళం ఐల వెంకన్న గౌడ్, కొల్లపూడి దయాకర్ కోలపూడి యోహాన, కస్తాల సైదులు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూర్యాపేట గాంధీ పార్క్ నందు మహాత్మా గాంధీ మ్యూజియం ఏర్పాటు చేస్తాము

### -గాంధిజి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు, ఎంజి రోడ్ లో దెబ్బతిన్న గాంధీ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తాము

### -వరాల జల్లు కురిపించిన మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలుగా చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తెలియజేస్తానని సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గాంధిజి కలలుగన్న గ్రామ స్వరాజ్యం, రామ రాజ్యం సాధన దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి 76 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు ఆధ్వర్యంలో ఎంజి రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా పనిచేసిన సమయంలో పిఎమ్ రోజ్ గార్ యోజన పథకం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీకి నిధులు అదేవిధంగా పథకాలు రూపొందించి అమలు చేశారని అన్నారు. సూర్యాపేట పట్టణంలోని గాంధి పార్క్ నందు మహాత్మా గాంధీ మ్యూజియం ఏర్పాటు తో పాటు, గాంధి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహం దెబ్బతిన్నందున నూతన విగ్రహాన్ని గాంధి జయంతి అక్టోబర్ 2 వ తేది లోపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, ఆర్యవైశ్య నాయకులు బండారు రాజా, మీలా వాసుదేవ్, పయిడిమర్రి కేశవులు, దేవరశెట్టి సత్యనారాయణ, బ్రహ్మాండ్లపల్లి మురళి, కలకోట లక్ష్మయ్య, గుండా రమేష్, గుండా శ్రీధర్ , కక్కిరేణి చంద్రశేఖర్ ,వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులూ బీకేర్‌ఫుల్..

## చాక్లెట్లు అనుకుంటే పెను ప్రమాదమే......

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి30

గంజాయి ముఠా రూట్ మార్చింది. నిన్నటి వరకు గంజాయి రూపంలో విక్రయం, కాని ఇప్పుడు చాక్లెట్ల రూపంలో అమ్మకం. గతంలో హవారా బ్యాచ్, ఓ వర్గం టార్గెట్. కాని ఇప్పుడు స్కూల్, కాలేజ్ విద్యార్థులే లక్ష్యం. వారికి చాక్లెట్ల రూపంలో అందించి, వ్యసనంగా మార్చి డబ్బులు సంపాదిస్తోంది గంజాయి ముఠాతాజాగా హైదరాబాద్, ఖమ్మంలో గంజాయి చాక్లెట్లు కలకలం రేపాయి. రెండు చోట్ల డ్రగ్స్ చాక్లెట్లతో సహా.. నిందితులను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్ కోకాపేటలో స్కూల్ విద్యార్థులే టార్గెట్‌గా గంజాయి చాక్లెట్స్ విక్రయిస్తున్న ముఠాకు చెక్ పడింది. ఒరిస్సాకు చెందిన సోమ్యా రాజన్‌గా గంజాయి చాక్లెట్స్ అమ్ముతున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి 40 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఓ అపార్ట్‌మెంట్‌లో కార్మికులకు అమ్ముతుండగా పట్టుకున్నారు. ఉపాధి కోసం ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సోమ్య రాజన్ గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నాడు.ఖమ్మంలో కూడా గంజాయి చాక్లెట్లు గుట్టురట్టయ్యింది.

కాల్వొడ్డులో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారివద్ద నుంచి 3 కిలోల గంజాయి చాక్లెట్లు 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థులే టార్గెట్‌గా గంజాయ్ చాక్లెట్లను డ్రగ్స్ ముఠాలు విక్రయిస్తున్నారు. పాన్‌షాపులు, కిరాణా దుకాణాల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# డీజీపీ రవిగుప్తాను కలిసిన బీఆర్ఎస్ నేతల బృందం

### - రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతల దాడులపై పిర్యాదు

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ యస్ కార్యకర్తలపై దాడులు పరిగాయని వాటిని నియంత్రించాలని హుజూర్ నగర్, మానకొండూర్, భూపాలపల్లి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల పై దాడులను, జరిగిన హత్యలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకుల బృందం

సోమవారం మంత్రి కోమటి రెడ్డి సమక్షంలో ఆయన ప్రోద్భలంతో భువనగిరి జడ్పి చైర్మన్ సందీప్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసులు జరిపిన దాడిని డీజీపీకి వివరించిన బీఆర్ఎస్ నాయకులు పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులుబనాయించడాన్ని తక్షణమే అడ్డుకోవాలని డీజీపీకి విజ్ఞప్తి చేసిన నేతలు కాంగ్రెస్



నేతలకు వత్తాసు పలకకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించేలా పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డీజీపీని కోరిన బీఆర్ఎస్ నేతలు డీజీపీని కలిసిన వారిలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైది రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, కోరుకంటి చందర్, భువనగిరి జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి, సూర్యపేట జెడ్పి చైర్ పర్సన్ దీపిక, బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఇండ్లు లేని పేదలకు ఇంటిస్థలం, ఋణ సాయం అందించాలి

### -వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

ఇంటి స్థలం లేని పేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం వెంటనే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్ అన్నారు. వ్య.కా.స



ఆద్వర్యంలో హుజూర్ నగర్ డిప్యూటీ తహసిల్దార్ సుధారాణి కి వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ మండలంలో కనీసం ఇంటి స్థలం లేక ఉన్నా కట్టుకునే స్థోమత లేక అనేక మంది పేదలు కాలమెల్లదీస్తున్నారన్నారు.దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి సర్వే చేయలేదన్నారు. వెంటనే దరఖాస్తుల ఆదారంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పేదలకు ఇండ్ల స్థలాలు,ఇంటి ఋణాలు అందించాలని సీతారాంపురం గ్రామంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తిచేసి పేద ప్రజలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తంగిళ్ళ గోపరాజు ,నాయకులు పినపు రెడ్డి .వెంకటరెడ్డి వెంగల్ రెడ్డి .నారాయణరెడ్డి వెల్లం శెట్టి. వీరస్వామి భయ్యా. వీరయ్య పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ సహకరించండి

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

గాంధీజీ వర్ధంతి సందర్భంగా స్పర్ష్ లెప్రసీ అవగాహన ఉద్యమ ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగగిరి నందు విద్యార్థిని విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.



ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రె ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి అని ఈ వ్యాధి వంశపారంపర్యం కాదని శాపం పాపం అంతకన్నా కాదని తెలిపారు. చర్మంపై ఎర్రని గోధుమ రంగు స్పర్శ లేని మచ్చలు ఉన్న వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించినట్లయితే బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని నయం చేయటంతో పాటు అంగవైకల్యాన్ని కూడా అరికట్ట వచ్చని తెలియజేశారు. కుష్టు వ్యాధి నిర్ధారణ మరియు మందులు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నూర్జహాన్ బేగం, సిహెచ్ పద్మ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఇందిరాల రామకృష్ణ అలివేలుమంగ, ఆశా కార్యకర్తలు స్వరూప,ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ చూపిన మార్గం అనుసరణీయం

### బిబిఆర్యవైశ్యసంఘం అద్వర్యం లో మహాత్మ వర్ధంతి వేడుకలు

**సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి30**

భారత జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యము లో మంగళవారం మహనీయుడు మహాత్మ గాంధీకి నివాళులు అర్పించేందుకు గాంధీ పార్క్ వద్ద గల విగ్రహం



వద్దకు ర్యాలీ గా వెళ్లి పూల మాలలతో సత్కరించి ఘన నివాళులుహరిపించారు. ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస అనే విధానం తో స్వాతంత్ర్యం సాధించిన విధానాన్ని పొగిడారు. ఆయన చూపిన మార్గం అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమములో హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి నరసింహ రావు, పొలిశెట్టి లక్ష్మి నర్సింహా రావు ముఖ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు , మట్టయ్య , గుండా రమేష్, బచ్చు రామారావు , ఉప్పాల రమేశ్, ఈగ కోటేశ్వర రావు, వంకాయల పద్మ, ఆరేటి లక్ష్మి , పేరూరి ఆశోక్, గెల్లి విద్యాసాగర్, సి చ్ .ఆనంద్,పారేపల్లి నర్సింహారావు , సత్యనారాయణ, చేపూరి అనంతరాములు,వి . గణేష్, ఎం .చిరంజీవి , కె . శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వాళ్లు అర్పించిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 30 ( ప్రజా కలం ప్రతినిధి) యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గాంధీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఈ సందర్భంగా ఆయనమాట్లాడు భారతదేశం స్వతంత్ర పోరాటంలో గాంధీ సత్యాగ్ర పోరాటం శాంతియుతంగా పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడని గాంధీ యొక్క సేవలు ఈ దేశానికి దిక్సూచిగా




సూచించబడ్డాయి శాంతియుతంగా ఏ పోరాటం చేసిన పలుస్తుందని దానికి నిదర్శనం గాంధీ గారిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు యాదగిరిగుట్ట చీర శ్రీశైలం ఎంపీపీ యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ బిక్షపతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించిన సిపి

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ అధికారులు, సిబ్బంది గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్. ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం హన్మకొండ



పబ్లిక్ గార్డెన్ లో ఉన్న మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా మార్గంలో బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చి0ది మహాత్మా గాంధీ అని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, తోట వెంకన్న, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, అజీజ్ ఖాన్, బంక సరళ, మొహమ్మద్ ఆంకుష్ , బంక సంపత్, తౌటం రవీందర్, రహీమున్నిసా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బోమ్మతి విక్రమ్, వీరగంటి రవీందర్, గుంటి కుమార్, సుంచు అశోక్, నలుబోల సతీష్ బొంత సరంగం, ఎర్ర మహేందర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో సర్పంచ్లకు ఘన సన్మానం





ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు మాధవి బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్లకు ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేటితో పదవీకాలం ముగియనున్న సర్పంచ్లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడడం జరిగిందని సర్పంచ్లను కొనియాడారు. సకాలంలో ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోయినా తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి గ్రామాల అభివృద్ధి చేశారన్నారు ఐదేళ్ల కాలం ఇట్టే కళ్ళ ముందు కరిగిపోయిందని ఆమె తెలిపారు ప్రజా జీవితంలో ప్రజా ప్రతినిధులకు శాశ్వతమైన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఆమె మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు పలువురు సర్పంచ్లు మాట్లాడుతూ ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఆయా గ్రామాల ప్రజలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు తాము పదవి నుండి తప్పుకున్న తర్వాత కూడా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి ఉషా గౌడ్, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీఓ ప్రకాష్, ఈజీఎస్ ఏపీవో, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి

### - గాంధీజీ ఆశయాల సాధనకు కృషి - కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : భారత జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా



గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గాన్ని ఎంచుకుని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప మానవతా మూర్తన్నారు. మహాత్ముడి కార్యదీక్ష, పట్టుదలను ప్రతి ఒక్క రూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ గయజోద్దీన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్, అంబెడ్కర్ డివిజన్ సంఘం అధ్యక్షుడు బిట్ల సురేందర్, అడవి లింగల్ ఎంపీటీసీ పార్వతీ, నాయకులు విద్యాసాగర్ ,హాజర్ ,శంకర్, నర్సింలు, సాయిబాబా గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# మేడారం మహా జాతర నేపథ్యంలో జిల్లా పరిధిలో రోడ్ల పనులు

## సైన్ బోర్డులు,భద్రత ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో భాగంగా రోడ్లు,భవనాలు, పోలీస్, కుడా, మున్సిపల్ కార్పొరేషన్, నేషనల్ హైవేస్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు , సైన్ బోర్డుల ఏర్పాటు పనులను ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. కటాక్ష పూర్ వరకు రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంతోపాటు జిల్లాకు సంబంధించిన అన్ని రహదారులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్టులు, ఇరుకైన వంతెనల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు భవనాలు, నేషనల్ హైవేస్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు మేడారం మహా జాతర జరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేయాలని పేర్కొన్నారు. వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మేడారం మహా జాతరకు భక్తులు ఎక్కడ ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ప్రయాణించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు, బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట భారీకేడ్లను సిద్ధం చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ వరంగల్ బస్టాండ్ నుండి, అదేవిధంగా హనుమకొండలోని హయగ్రీవ చారి కాంపౌండ్ నుండి మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులు ఎక్కువ సంఖ్యలో నడుస్తాయి కనుక ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు పర్యవేక్షించాలని అన్నారు. నగరంలో జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ చర్యలు చేపట్టాలన్నారు. కరుణాపురం ఫ్లైఓవర్ వద్ద హైదరాబాద్ నుండి వరంగల్ వైపు బైపాస్ తెలియకపోవడం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ ప్రతిపాదనను సిద్ధం చేయాలన్నారు. కరుణాపురం వద్ద ఉన్న రోడ్డును ఇటీవల రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారని అన్నారు. కావున ఆర్ అండ్ బి, కుడా, ట్రాఫిక్ పోలీసులు సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. కరుణాపురం నుండి కాజీపేట వైపు ఉన్న రోడ్డులో ఎల్లో స్ట్రిప్స్ పెట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి మాట్లాడుతూ మేడారం వెళ్లే రోడ్డు బాగుండాలన్నారు. దామెర నుండి కటాక్ష పూర్ వరకు రోడ్డు నిర్మాణ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కాబట్టి ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరంగల్ కాశిబుగ్గ నుండి మొగిలిచర్ల, అక్కంపేట మీదుగా అగ్రంపహాడ్ కు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, ఈ రోడ్డు మార్గం ఎంతో ముఖ్యమన్నారు. ఈ మార్గంలో రోడ్లకు ఇరువైపులా దారి కనిపించేలా ముళ్ళపొదలు తొలగించాలన్నారు. ఈ రోడ్డు మార్గంలో కొన్నిచోట్ల వ్యవసాయ బావులు ఉన్నాయని వాటి వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూల మలుపుల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. రాబోయే జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. మేడారం జాతరకు ఆది, బుధవారాల్లో వెళ్లే వారి సంఖ్య బాగా పెరుగుతుందన్నారు. కాబట్టి ఎక్కడ ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి ఆరెపల్లి వరకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ అండ్ బి ఈఈ ఎల్.రాజం తెలిపారు. హంటర్ రోడ్డు మార్గంలో కూడా తమ శాఖ తరఫున రోడ్ సేఫ్టీ కోసం పనులను పది రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా కటాక్షపూర్ వరకు రోడ్డు మరమ్మత్తు పనులు, వంతెనల వద్ద రోడ్డు సేఫ్టీ పనులను ఫిబ్రవరి 10లోగా పూర్తి చేస్తామని ఎన్ హెచ్ ఈఈ మనోహర్ అన్నారు. ఎర్రగట్టు గుట్ట నుండి పరకాల వరకు ఉన్న రోడ్డుకు సంబంధించిన పనులు, ముళ్ల కంపలను ఫిబ్రవరి 10లోగా తొలగిస్తామని అదేవిధంగా హుజూరాబాద్ నుండి పరకాల వరకు రోడ్డు మరమ్మత్తు పనులు, సైన్ బోర్డులు ఏర్పాటు ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి ఈఈ రాజం తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఎ. భారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, ఏసీపీలు కిరణ్ కుమార్, కిషోర్ కుమార్, భోజరాజు, ఎంవిఐ కంచి వేణు, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సురేష్ బాబు, తదితరులతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎసిపి దౌత్యం గజ్వేల్ లో డబల్ బెడ్ రూం లబ్దిదారుల ధర్నా విరమణ

## - డబల్ బెడ్ రూం అర్హులతో మాట్లాడి ధర్నా విరమింప జేసిన ఏసీపీ మడత రమేష్ గౌడ్



గజ్వేల్:30 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గత 11 నెలల క్రితం బెడ్ రూమ్ ఎంపికదారులను డ్రా ద్వారా సెలెక్ట్ చేయడం జరిగింది గత ప్రభుత్వంలో కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు చూపించలేదు ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వలేదని నిరసిస్తూ పట్టణంలోని 1100 మంది లబ్ధిదారులు ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు ధర్నా సుమారు రెండు గంటలపాటు కొనసాగింది విషయాన్ని తెలుసుకున్న గజ్వేల్ ఏసీపీ రమేష్ ధర్నా వద్దకు వచ్చి డబుల్ బెడ్ రూమ్ లో లబ్ధిదారులకు సముదాయించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు తర్వాత గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్ ని పిలిపించి లబ్ధిదారులముందు హామీ ఇవ్వడం జరిగింది లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు గత 11 నెల క్రితం లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఇప్పటివరకు మాకు డబుల్ బెడ్ రూమ్ లు చూపించలేదని పట్టాలు కూడా ఇవ్వలేదని అందులో మల్లన్న సాగర్ బాధితులు ఉంటున్నారని వారికి ఎంత చెప్పినా కూడా మా ప్యాకేజీలు రాలే మా ఇల్లు పూర్తి కాలేదు అని సమాధానం ఇస్తున్నారని ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూములు చూపించాలని అన్నారు గత 11 నెలల నుండి మేమంతా కూడా కలెక్టర్ ఆఫీసు సీఎంఓ క్యాంప్ ఆఫీసు గజ్వేల్ లోని ఆడియో ఆఫీసు ఎమ్మార్వో వారి ఆఫీసు లకు తిరిగి వేసారి పోయామని నాకు న్యాయం చేయాలని ఈ ధర్నా నిర్వహించామని తెలిపారు

ఈ సందర్భంగా గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ మాట్లాడుతూ 20 25 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్లలో ఉన్న వారిని ఖాళీ చేపించి ఎంక్వయిరీ నిర్వహిస్తున్నామని వారిని కాళీ చేపించిన తర్వాత లబ్ధిదారులందరికి కూడా డబుల్ బెడ్ రూములు చూపిస్తానని హామీ ఇచ్చారు బయట మాట్లాడే పుకార్లు నమ్మవద్దని లబ్ధిదారులను ఎవరిని కూడా తీసివేయకుండా వారందరికీ కూడా న్యాయం చేస్తామని బయట జరుగుతున్న దుష్ప్రచారం నమ్మవద్దని అర్హులైన లబ్ధిదారులకు డ్రాలో ఎంపికైన వారికి అందరికి కూడా ఇండ్లు చూపించడం జరుగుతుందని అన్నారు అనంతరం గజ్వేల్ ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ల కు సంబంధించిన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారు బయట దుష్ప్రచారాలు నమ్మవద్దని ఆర్డిఓ ని పిలిపించి మాట్లాడించడం జరిగిందని కాబట్టి 20 నుంచి 25రోజులు ఓపిక పట్టాలని ఇప్పుడు ఉన్న డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్న మల్లన్న సాగర్ బాధితులకు సంబంధించిఎంక్వైరీ పూర్తయిన తర్వాత లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇండ్లలో వారిని పంపించడం జరుగుతుందని అన్నారు

కొంతమంది వేరే అర్థం చేసుకోవడం జరుగుతుందని ఎంక్వయిరీ అంటే ఎన్నికైన లబ్ధిదారులకు కాదు ప్రస్తుతం అక్కడ డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్న వారిపై ఎంక్వైరీ చేస్తున్నట్లు తెలిపారు. డబల్ బెడ్ రూం అర్హులు ధర్నా విరమించడానికి ఎ సీ పి రమేష్ దౌత్యం ఫలించిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పోలీసు బందోబస్తు నిర్వహించారు గజ్వేల్ సిఐ సైదా సీఐ మరియు ట్రాఫిక్ సిఐ గజ్వేల్ ఎస్సైలు ట్రాఫిక్ ఎస్సైలు పాల్గొన్నారు

## వెల్లుట్ల పేటలో రెండు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు




ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో మంగళవారం నూతనంగా రెండు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గోస్కె చిరంజీవులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల, రైతుల అవసరాలకు అనుగుణంగా గృహాలకు,పంట పొలాలకు మరింత నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సంకల్పంతో గ్రామంలో రెండు 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రోజురోజుకీ విద్యుత్ వినియోగం పెరిగినందున నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని పలు దఫాలు ఏఈ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ట్రాన్స్ఫర్లను మంజూరు చేసినందుకు ఏఈ సత్యనారాయణ గౌడ్ కు ఆయన గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,ఉప సర్పంచ్ వినోద రాజా గౌడ్ , సొసైటీ వైస్ చైర్మన్ కొరివి ఎల్లప్ప,నీరడి హన్మాండ్లు, బొల్లు రాజులు,గాండ్ల పెద్ద సాయిబాబా, కర్రె చెవుల రాజు, కొత్త కాశిరాం,పెంట అంజయ్య, కర్రెల్ల వెంకబోయ,బంధం భూమయ్య, ఉద్యమారి చంద్రయ్య, కొటాల సాయిలు, గోష్కె గణపతి , ట్రాన్స్కో సిబ్బంది కాశీరాం, రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవస్థానం హుండీ లెక్కింపు

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో తేది:30-01-2024 మంగళవారం రోజున దేవాలయ హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ.68,11,510౼00 (అరవై ఎనిమిది లక్షల పదకొండు వేల ఐదు వందల పది రూపాయలు మాత్రమే) ఆదాయం సమకూరినది. ఆట్టి ఆదాయం దేవాలయ కెనరా బ్యాంక్ నందు జమచేయడం జరిగినది. హుండిలో వెళ్ళిన మిశ్రమ బంగారం, వెండి తిరిగి హుండిలో వేయడం జరిగినది. వెదేశీ కరెన్సీ 285 USA డాలర్స్, 110 కెనడా డాలర్స్, 20 ఆస్ట్రేలియా డాలర్స్, 5 సింగాపూర్ డాలర్లు, 2 మలేషియా రెజ్లిట్స్ లభించాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ పరిశీలకులు శ్రీ జి . సంజీవ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ ఈ .ఓ శ్రీమతి శేషు భారతి, దేవాలయ సిబ్బంది మరియు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవ సమితి, మహబూబాబాద్ సభ్యులు 100 పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు అరెస్ట్

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 30

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధి లోనీ జాన్ పహాడ్ దర్గా దర్శనానికి వచ్చి ఆట విడుపు కోసం పేకాట ఆడుచూ పోలీస్ లకు దొరికిన



సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండల ఎస్ ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్న సమయము లో నిజామాబాదు జిల్లా కు చెందిన అబ్దుల్ గఫార్ తండ్రి అహ్మద్, సంగారెడ్డి కృష్ణా రెడ్డి, మూలింటి సాయిలు, కెంపుల సాయిలు, గౌరారం విష్ణు వర్దన్ గౌడ్, ఉ ండవల్లి నానిబాబు లు జానపాడు దర్గా దర్శనానికి వచ్చి దర్శనం అనంతరం వక్ఫ్ బోర్డు కాంట్రాక్ట్ ఆఫీసు లో విశ్రాంతి తీసుకుంటు డబ్బులు పెట్టి పేకాట ఆడుచున్నారననే సమాచారం మేరకు అక్కడికి సిబ్బందితో వెళ్లగా పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారి వద్ద నుండి రూ. 5,250/-, పేక ముక్కలు స్వాదీన పరుచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ లింగయ్య తెలిపారు.

## సర్పంచ్ ల పదవికాలంతో ముగియడంతో సర్పంచులకు సన్మానం

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 30.

చేగుంట మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం



మండల సర్వసభ్య సమావేశంలో నిర్వహించడం జరిగింది. సర్వసర సమావేశంలో మాట్లాడి, గ్రామాల అభివృద్ధి గురించి చర్చించి, గ్రామాలకుగత ఐదు సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి మొదలగు వాటి పైన చర్చించి నేటితో సర్పంచ్ల పదవి కాలం ముగియవడంతో సర్పంచ్లకుశారువాతో సన్మానించడం జరిగింది. అనంతరం చందాయిపేట గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కి మండలంలోని సర్పంచ్ ల పదవికాలం నేటితో ముగియడంతో సర్పంచ్ లందరికి సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీడీఓ ఆనందమేరి, డిప్యూటీ తహసిల్దార్ స్వప్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సెక్రెటరీలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పది పైసల నాణేలతో మహాత్మాగాంధీ చిత్రం రూపొందించిన రామకోటి రామరాజు




గజ్వేల్:30 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా చిన్న పదిపైసల నాణేలతో వినూతన ఆలోచనతో భారీ మహాత్మాగాంధీ చిత్రాన్ని అపురూపంగా రూపొందించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మాగాంధీ చిత్రాలు ఎన్నో చిత్రించాను వాటన్నిటికి భిన్నంగా ఈ చిత్రం ఉందన్నాడు. నా చిత్ర కళకు పదును పెట్టి ఎందరో స్వతంత్ర సమరయోధులను, భారతదేశం గర్వించదగ్గ నేతల చిత్రాలను నానా రకాలుగా చిత్రించి ఆ చిత్రం ద్వారా ఒక మంచి సందేశం ఇవ్వడం ఆ సందేశంతో ప్రతి ఒక్కరిలో మంచి మార్పు రావడం ఆనందంగా ఉందన్నారు.

## స్టాఫ్ నర్స్ ( నర్సింగ్ ఆఫీసర్) గా ఎంపికైన కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన కనక రజిత

కమ్మర్ పల్లి:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 30

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన కనక రజిత డి/ఓ కనక రాజన్న స్టాఫ్ నర్సింగ్ నర్స్ గా ఎన్నికైంది



గత 11 సంత్సరకాలంగా కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ పద్దతిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు గత ఏడాది ఆగస్టు -02 నా స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటి) లో ఆన్లైన్ పరీక్ష రాయగా ఆదివారం వెలువడిన ఫలితాల్లో 85% తో జోన్ -2 లో 61 వ ర్యాంక్ సాధించి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ లో ఎంపికై ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. బుధవారం రోజు గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా తన ఆర్డర్ కాఫీ అందుకుంటున్న అందుకు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సు




గజ్వేల్ :30 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని తోమిదవ వార్డ్ లో స్థానిక కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ శ్రీగిరిపల్లి గజ్వేల్ డి సబ్ సెంటర్ లో మంగళవారం నాడు జాతీయ కుష్ఠ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ మరియు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి, ఏఎన్ఏం సరస్వతి, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## జే ఎల్ ఎన్ ఎస్ నగర్ భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న వారికి ఎమ్మెల్యే భరోసా

### బాధితులకు స్టే ఆర్డర్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్



మల్కాజిగిరి,జనవరి30, (ప్రజా కలం ప్రతినిధి)

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో నివాసముంటున్న కాలనీవాసుల ఇళ్లకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను నిలుపు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.కోర్టు ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలని తెలుపుతూ స్టే ఆర్డర్ ఇచ్చిన నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ మేరకు స్టే ఆర్డర్ కు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి బాధితులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు రానున్న ఐదేళ్లలో ఎటువంటి ఇబ్బంది కలిగినా,తమ ఇళ్లకు సంబంధించి ఒక్క ఇటుక కూడా కదిలించకుండా చూసే బాధ్యత నాది అని వారికి హామీ ఇచ్చారు.అనంతరం స్థానికులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, సత్యనారాయణ,షేక్,కృష్ణ గౌడ్, బైరు అనిల్,రాజా, అనిత,బాచి,మల్లేష్ యాదవ్, నర్సింగరావు,సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్ రంగంలో కొత్త ఆవిష్కరణ జరగాలి - జె ఎన్ టి యూ ప్రొపెసర్స్

### -హైదరాబాద్ జె ఎన్ టి యూ మెకానికల్ విభాగంలో ఒక రోజు జాతీయ సదస్సు



కూకట్ పల్లి, జనవరి 30, ప్రజా కలం. ప్రతినిధి:

హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా మంజూరు హుసేన్ పదవి విరమణ సందర్భంగా మెకానికల్ డిపార్ట్మెంట్ లో జి బి కె రావు సెమినార్ హాల్ లో అడ్వాన్స్ టెక్నాలజీ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అనే అంశం మీద ఒక రోజు జాతీయ సదస్సు ను మెకానికల్ డిపార్ట్మెంట్ కన్వీనర్ ప్రొఫెసర్ డా పి ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.

సదస్సుకు ముఖ్యఅతిధి గా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా కట్టా నర్సింహా రెడ్డి, రెక్టర్ డా గోవర్ధన్, ప్రిన్సిపల్ డా కె విజయ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా జీవీ నర్సింహా రెడ్డి లు పాల్గొన్నారు. ఈ యొక్క సెమినార్ లో వివిధ అంశాలపై 30 కి పైగా పేపర్ ప్రజంటేషన్ ఇచ్చి చర్చ జరిపారు. మరియు పలువురు అనుభవం గల అధ్యాపకులు మెకానికల్ రంగం లో రావాల్సిన అనేక కొత్త కొత్త మార్పులు పై వారి వారి అభిప్రాయాలు తెలియచేసారు.

మెకానికల్ రంగం పలు కొత్త ఆవిష్కరణ జరగాలని యూనివర్సిటీ కి చెందిన ప్రొపెసర్స్ అభిప్రాయపడ్డారు.


వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మంజూరు హుసేన్ ఎక్కడ పని చేసిన అంకిత భావం తో తన పని తాను చేసుకు పోయే వ్యక్తి అని, ఆయా పదవులకు గౌరవం తెచ్చేలా పని చేశారని, తన బాధ్యత లను ఎప్పుడు మరువలేదని అన్నారు. రెక్టర్ మంజూరు హుసేన్ ద్వారా ఆయా పదవుల్లో ఎలా నడుచుకోవాలి అన్న విషయం అందరూ నేర్చుకో వాలని అన్నారు.

ప్రిన్సిపాల్ విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంజూరు హుసేన్ వ్యక్తిత్వం మంచిదని, తోటి అధ్యాపకుల కు ఎలాంటి సమస్య వచ్చిన సునయసంగా పరిష్కరించే వారని, సబ్జెక్ట్ పరమైన విషయాలు విద్యార్థులకు సున్నితంగా విషయాలు అర్థం చేసుకునేలా ఎలా భోదన చేయాలో తెలియ చేసేవారని, సీనియర్, జూనియర్ అన్న బేధం లేకుండా ఉండే వారని అన్నారు.

## నిర్లక్ష్యం చేస్తే కుక్క కాటు అత్యంత ప్రమాదకరం

### ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

### మున్సిపల్ చైర్మన్ యన్. సి.రాజమౌళి గుప్త




**గజ్వేల్:30 జనవరి**
**( ప్రజా కలం ప్రతినిధి)**

నిర్లక్ష్యం చేస్తే కుక్కకాటు అత్యంత ప్రమాదకరమని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళిగుప్తతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుక్క కాటుకు చికిత్స ద్వారా ఆంటీ రేబిస్ వైరస్ నిర్మూలించవచ్చని స్పష్టం చేశారు. కుక్క కరిచిన అనంతరం ప్రథమ చికిత్సగా సబ్బు, సర్ఫ్ వినియోగించి నీటితో శుభ్రం చేయాలని పేర్కొన్నారు. కుక్క కాటు తర్వాత 0 , 3 , 7 , 14 రోజులలో ఆంటీ రేబిస్ వ్యాక్సినేషన్ నాలుగు సార్లు చేయించుకోవాలని సూచించారు. అయితే కుక్క కరిచిన పది రోజుల తర్వాత యాంటీ రెబీస్ జనరేట్ అవుతాయని, కుక్క కాటుతో ఎలాంటి ప్రత్యేక ఆహార నియమాలు ఉండవని, సాధారణ ఆహారం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా నిర్లక్ష్యం చేస్తే కుక్క కాటుతో మెదడుపై ప్రభావం చూపుతుందని, ఫిట్స్ వస్తాయని, కాళ్లు చేతులు వణుకుతాయని , పిచ్చిపిచ్చిగా మాట్లాడవచ్చని, కోమాలోకి వెళ్ళవచ్చని, పక్షవాతం రావచ్చని అన్నారు . కుక్క కాటు తరువాత కొందరికి ఏడు రోజుల్లో జ్వరం, తలనొప్పి , వాంతులు, విరేచనాలు , గొంతునొప్పి కలుగుతుందని అన్నారు. అలాగే క్యాన్సర్ , డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధుల వాళ్ళకు కుక్క కరిస్తే ఐదవ డోజు ఇరవై వ రోజు వేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కుక్కకాటుకు చికిత్స తప్పనిసరి కాగా , ఎలాంటి అపోహలు వద్దని పది రోజుల నుండి తోభై రోజుల వరకు లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. అలాగే కరిచిన కుక్కకు పది రోజుల వరకు పరీక్షించాలని, భయపడటం , అరవటం, కరవటం వంటి లక్షణాలు కుక్కలో కనిపించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంట్లోని పెంపుడు కుక్క అయితే మాత్రం యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, కుక్క కాటుతో ఆందోళన చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమని వివరించారు . మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల పశుసంవర్ధక శాఖ అధికారులను ప్రశంసించారు .

కుక్క కాటు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని , ముఖ్యంగా విద్యార్థి దశ నుండి చైతన్యం పొందితే భవిష్యత్తులో మెరుగైన వైద్యం పొందేందుకు వీలు0దని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి , శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్ , ప్రిన్సిపాల్ అనురాధ , పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్ , డాక్టర్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తాం - బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 30, ప్రజా కలం ప్రతినిధి:

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తామని ఎన్నికల మేనిపెస్టో లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు తన వంతు



కృషి చేస్తానని తనను కలిసిన మున్నూరు కాపు సభ్యులకు బండి రమేష్ హామీ ఇచ్చారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ "బి బ్లాక్" అధ్యక్షులు తూము వేణు తదితరులు బండి రమేష్ ను కలిసి వినతి పత్రాం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కూడా వినతి పత్రం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేసిన పశువైద్యాధికారిణీ అర్చన

ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : తమ పెంపుడు కుక్కలకు యజమానులు తప్పకుండా రేబిస్ వ్యాధి ప్రబలకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించాలని ఎల్లారెడ్డి పశువైద్యాధికారిణి అర్చన అన్నారు. మంగళవారం



ఎల్లారెడ్డి పట్టణంలోని పశు వైద్యశాలలో 17 పెంపుడు కుక్కలకు రేబీస్ టీకాలు వేశామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులకు రేబీస్ వ్యాధి లక్షణాల గురించి, ఈ వ్యాధి నివారణ టీకాలు వేయించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. ప్రతి సంవత్సరం రేబీస్ టీకాలు వేయించాలన్నారు. అనంతరం ఎల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు " జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి పశువైద్య సహాయ సంచాలకులు సుభాష్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులు , వణ్యప్రాణులు, కుక్కలు మరియు పక్షుల పట్ల కరుణతో వ్యవహరించాలని విద్యార్థులకు తెలిపి వారికి జంతు సంక్షేమం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సవిత ,రమేశ్ , కరీం పాల్గొన్నారు.

## జూన్ లో నీళ్లను విడుదల చేసిన ఘనుడు పోచారం

కోటగిరి / పోతంగల్ జనవరి30 (ప్రజాకలం): పోతంగల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంట పొలాల కోసం నాట్లు వేసుకోవడానికి జూన్ లోనే నిజాంసాగర్ నీళ్లను విడుదల



చేసిన ఘనుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు.రైతన్నలకు సకాలంలో నీళ్లు అందడం లేదని నీటి కాలువలను సిసి నిర్మాణాలు చేయించారని గుర్తుచేశారు. నిజం సాగర్ నుండి నీళ్ళు వదిలితే మండల పరిధి గ్రామాలకు ఆరు రోజుల వరకు వచ్చే నీళ్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి పుణ్యమా అని ప్రస్తుతం 24 గంటల లోపే నీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ఏజాజ్ ఖాన్, ఎంపీటీసీ కేశ వీరేశం,మాణిక్ అప్పా, విజయ్ పటేల్, గంట్ల విట్టల్, దిలీప్ కుమార్, నబి బాయి, గూడుబాయి, జుమ్మా ఖాన్, శ్రీనివాస్, రాజా బాబు, భాస్కర్, సాయిలు, శ్రీనివాస్,రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ టౌన్ సిఐ గా దిలీప్ కుమార్

మెదక్ జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ టౌన్ సీఐగా ఎస్ దిలీప్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల్లో భాగంగా మెదక్ టౌన్ పోలీస్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలు,గ్రామస్తులు పోలీసు వారికి ప్రతి విషయంలో సహకరించాలని, గ్రామాల్లో గంజాయి రవాణా జరుగుతే పోలీస్ వారికి సమాచారం అందించాలని, పేకాటపై ఉక్కు పాదం మోపుతామని వారు హెచ్చరించారు.



# మెదక్ జిల్లా కి ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరుని పెట్టాలి

## -మాల మహానాడు జాతీయ నాయకుడు -తుమ్మ శ్రీనివాస్

గజ్వేల్:30 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి) ప్రజయుద్ధ నౌక గద్దర్ మండలము తుప్రాన్, మెదక్ జిల్లా లో తేదీ 31 జనవరి 1949 నాడు జన్మించినాడు దిని పురస్కరించుకొని గద్దర్ ఇటు తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ మిగతా రాష్ట్ర లో గద్దర్ ప్రజలమదిలో గూడుకట్టుకున్న వ్యక్తి గద్దర్ తను అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకథలను తయారు చేసుకొని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించినడు. ఆ తర్వాత అనేక పాటలు రాసాడు. తను పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించేందుకు జన నాట్య మండలి తో కలిసి ఇది దళితులను మేల్కొలిపేందుకు, వారిని చైతన్య పరిచేందుకు ముందుకి నడిచానాడు కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథ ల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి చైతన్యము చేశాడు అదేవిధంగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన, కళ్ళకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియ జెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు క్యాసెట్ లు గా, సిడిలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయాయి తను ఎంతగా ప్రజల మనసు చూరగొన్నడో మనకు అర్థం అవుతోంది. 1990 ఫిబ్రవరి 18 న జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్ లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో నిర్వహించిన భారి భహిరంగ సభకు 2 లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. పేద ప్రజల గోతుకై తెలంగాణ ఉద్యమం పునరుద్ధరించడంతో, గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు, నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలపటానికి ప్రారంభించాడు. బలమైన కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నప్పటికీ,తను ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని వ్యతిరేకించే భారతదేశం లోని కొన్ని కమ్యూనిస్ట్ పార్టీలతో తన భావాలను పంచుకోలేదు. గద్దర్ అన్న 1969 తెలంగాణ ఉద్యమము లో చురుగా పాల్గొన్నారు అదేవిదంగా మలి దశ తెలంగాణ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగ మరోసారి విద్యార్థులను కార్మికులను కర్శకులను



ఏకతాటి పైకి తీసుకొచ్చి ముందువరుసలో ఉండి కొట్లడిన వ్యక్తి గద్దర్ అన్న అలాంటి వ్యక్తి కి గౌరవార్థంగా తను జన్మించిన స్థలం మెదక్ జిల్లా కాబట్టి మెదక్ జిల్లాకు ప్రజాయుద్ధనౌక గద్దర్ పేరు పెట్టాలని అదేవిధంగా హైదరాబాద్ నగరంలో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని, తన పేరు మీద స్మృతి వనం ఏర్పాటుచేసి తన జీవిత చిత్రాలను ఎగ్జిబిషన్ రూపంలో పెట్టాలని చెప్పేసి ప్రభుత్వంని డిమాండ్ చేయడం జరుగుతుంది

# మంత్రి కొండా సురేఖను వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ అర్చకులు

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ జిల్లా రామన్నపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన ఆలయ అర్చకులు పరాశరం శ్రీనివాసాచార్యులు, ఈవో ఎలపాటి రత్నాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి గారికి స్వామి వారి శేష వస్త్రాలు సమర్పించి, ప్రసాదం అందించి, ఆశీర్వచనాలు ఇచ్చారు.




# కాంగ్రెస్ సీనియర్ నాయకులతో మాజీ ఎంపీ చింతామొహం పర్యటన

## ముట్టింబాక పరిధిలో కేంద్ర మాజీ ఎంపీ చింతా మోహన్ పర్యటన

వాకాడు (ప్రజా కలం) ప్రతినిధి

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ వాకాడు మండల పరిధిలో ఈరోజు కేంద్ర మాజీ మంత్రి పర్యటన. కేంద్ర మాజీ మంత్రి ,తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ ఈరోజు అనగా, మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు మండల పరిధిలోని ముత్యంబాక గ్రామంలో పర్యటించనున్నారు. ఆయనతోపాటు తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూల చంద్రశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుంపల నాగరాజ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి,వాకాడు మండలం కాంగ్రెస్ నాయకుడు దుంపల దయాకర్, తదితరులు ఆయనతో పర్యటిస్తారు.



# ఎంపీడీవో కార్యాలయంలో ఎంతో వైభవంగావైయస్సార్ ఆసరా సంబరాలు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా

మనుబోలు (ప్రజా కలం) ప్రతినిధి ఉమ్మడి నెల్లూరు జిల్లా మనుబోలు మండల పరిధిలో అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా సంబరాలు మనుబోలు ఎంపీడీవో



కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీగా తరలివచ్చి తమకిచ్చిన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన సీఎంకు జేజేలు పలుకుతూ మంత్రి కాకాణికి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు మనుబోలు మండలానికి సంబంధించి నాలుగో విడత వైయస్సార్ ఆసరా ద్వారా 5952 మంది అక్క చెల్లెమ్మలకు రూ. 4.21 కోట్లు జమ చేసిన మంత్రి.... 4 విడతలు కలిపి రూ. 17 కోట్లు జమ పొదుపు సంఘాల్లోని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లించి చెప్పిన మాట నిలబెట్టుకున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కింది. రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేలు ను జన్మజన్మలకు మరిచిపోమని మా కాబోయే రాబోయే సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆనందంతో వ్యక్తం చేస్తున్న వైయస్సార్ ఆసరా అందుకున్న మహిళలు

# గజ్వేల్ లో డబల్ బెడ్ రూం అర్హుల మహా ధర్నా



గజ్వేల్:30 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద డబల్ బెడ్ రూమ్ అర్హుల మహా ధర్నా నిర్వహించారు గతం లో మహతి ఆడిటోరియంలో కలెక్టర్,ప్రభుత్వ అధికారులు,రాజకీయ నేతల ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ అప్లికేషన్స్ డ్రా తీసి లబ్ధి దారుల పేర్లు వెల్లడించారు దాదాపు 11 నెలల క్రితం డబల్ బెడ్ రూమ్ వచ్చిన వారి ఆనందం వర్ణనాతీతం కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వచ్చిన గృహాల్లో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు నివసిస్తున్నారు వారు కాలి చేయడం లేదు డబుల్ బెడ్ రూమ్ వచ్చిన వారు వెళితే వారిని ఇళ్లల్లోకి రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ రోజు డబల్ బెడ్ రూమ్ అర్హులు గజ్వేల్ లో బారీ ధర్నా నిర్వహించారు విషయం తెలుసుకున్న ఏ సీ పీ రమేష్ ధర్నా స్థలానికి చేరుకుని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నచ్చచెప్పి ఆర్ డీ ఓ బాన్సీ లాల్ తో త్వరలో సమస్యకి పరిష్కారం చూపిస్తానని మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు నివసిస్తున్న వారి వివరాలు తెలుసుకుని వారిని వెంటనే కాలి చేపించి డబల్ బెడ్ రూమ్ అర్హులకు ఇవ్వడం జరుగుతుందని.హామీ ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ అర్హులు ధర్నా విరమించడానికి ఎసీపి రమేష్ దౌత్యం ఫలించిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూం అర్హులు మాట్లాడుతూ. మాకు లాటరీ లో వచ్చిన వారికి డబల్ బెడ్ రూం ఇళ్లు వచ్చేలా చూడాలని అధికారులకు కన్నీరు మున్నీరుగా ప్రదేయ పడ్డారు. మహిళలు, వృద్ధులు, యువకులు,పెద్ద సంఖ్యలో ధర్నా లో పాల్గొన్నారు .డబల్ బెడ్ రూం అర్హులను కదిలిస్తే కన్నీళ్లు ఉప్పెనలా వచ్చాయి నిరుపేదలకు ఆదుకోవాలని మాకు కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు మాకు వచ్చే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు

# పైరేట్స్..తాట తీస్తున్న ఇండియన్ నేవీ

విశాఖపట్టణం: అరేబియా మహా సముద్రంలో సముద్రపు దొంగలు మరోసారి రెచ్చిపోయారు. ఇటీవలనే విఫలయత్నం చేసిన సముద్రపు దొంగలు తాజాగా మరోసారి రెచ్చిపోయారు. తాజాగా ఇరాన్‌కు చెందిన 'ఎంవీ ఇమాన్' అనే నౌకను హై జాక్ చేశారు సోమాలియా సముద్రపు దొంగలు. అయితే ఆ సమాచారం అందుకున్న ఈ ఫిషింగ్ నౌకను సాహసోపేతంగా వ్యవహరించి కాపాడింది భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్ర. హైజాక్ విషయాన్ని బాధిత నౌక ఎంవీ ఇమాన్ క్రూ బాహ్య ప్రపంచానికి తెలియచేసిన వెంటనే తీర ప్రాంత గస్తీ విధుల్లో ఉన్న భారత రక్షణశాఖ వెంటనే స్పందించింది. నౌకలోని మొత్తం 17 మంది మత్స్యకారులను కాపాడింది. అరేబియా సముద్రంలో కొచ్చికి పశ్చిమాన 700 నాటికల్ మైళ్ల దూరంలో సోమాలియా సముద్రపు దొంగలు ఈ హైజాక్ కు పాల్పడ్డారు. సముద్రపు దొంగలు ఎంవీ ఇమాన్ నౌకను హైజాక్ చేసిన వెంటనే దాని నుంచి భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్రకు ఎస్ఓఎస్ ? సేవ్ ఔర్ షిప్ అంటూ ఒక మెసేజ్ ఒక వచ్చింది. ఈ మెసేజ్ తో అలర్ట్ అయిన భారత యుద్ధనౌక ఐ ఎన్ ఎస్ సుమిత్ర వెంటనే బాధిత నౌక ను లోకేట్ చేసింది. తాను ఉన్న ప్రాంతానికి 100 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్నట్టు గుర్తించింది. ఘటనా స్థలం దిశగా వేగంగా వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించింది.తీర ప్రాంతం తో సాయుధ నావికా దళాలు వెంటనే బాధిత నౌక ను చుట్టి ముట్టాయి. వెంటనే సముద్రపు దొంగలను హెచ్చరికలను జారీ చేసింది. వెంటనే ఎం వీ ఇమాన్ నౌక లోకి భారత నౌకా దళం ప్రవేశించింది.

# కుక్కల దాడిలో వానరం మృతి

## మానవత్వం చాటుకున్న హైందవ సోదరులు

గజ్వేల్ : 30 జనవరి
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ లో14 వ వార్డు లోని బీడీ కాలనీలో మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో ఒక కుక్కల గుంపు ఒక వానరం పై దాడి చేసి విచక్షణారహితంగా కరవడంతో అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోతే ఆ వానరాన్ని వెంటనే స్థానిక పశువుల ఆసుపత్రికి తరలించడం జరిగింది, అక్కడ డాక్టర్లు ఎవరు అందుబాటులో లేకపోవడంతో విచారిస్తే సంగపూర్ రోడ్ కల్పకవనం లో అందుబాటులో ఉన్నారని అక్కడికి తరలించడం జరిగింది.

కానీ మార్గమధ్యంలోనే ఆ వానరం మృతి చెందడం జరిగింది.



అనంతరం కల్పకవనం దగ్గరలో ఆ వానరానికి అంతిమ సంస్కారాలు చేసి పూడ్చి పెట్టడం జరిగింది. ఇది చాలా బాధాకరం. ఈ కార్యక్రమం లో నాయిని సందీప్, అరవింద్, చిన్నా భార్గవ్, అఖిల్ పాల్గొన్నారు.

# గజ్వేల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. సైదా

గజ్వేల్:30 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. సైదా మంగళవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను